తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల

వనపర్తి | నారాయణపేట

నాగర్ కర్నూల్

సోమవారం

19 మే 2025



Follow :

## ఉపాధ్యాయులకు మండల స్థాయి వృత్యంతర శిక్షణ

### మండల విద్యాధికారి రాములు



**నిజాంపేట్ మే 18 (జనం సాక్షి) :** ఈ నెల 20 నుండి 24 వ తేది వరకు మండల కేంద్రంలోని నిజాంపేట్ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులందరికీ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వృత్యంతర శిక్షణా కార్యక్రమం ఉంటుందని మండల విద్యాధికారి రాములు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ తొలిమెట్టు కార్యక్రమంలో అంతర్భాగంగా ఈ విద్యాసంవత్సరంలో విద్యార్థుల కనీస అభ్యసన సామర్థ్యాలను మరింత పెంపొందించుట కొరకై తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఐదు రోజుల శిక్షణ తరగతులలో మండలంలోని ప్రాథమిక , ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులందరికి శిక్షణ ఉంటుందన్నారు. అదేవిధంగా ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు జిల్లా కేంద్రం సంగారెడ్డి లో విషయాల వారిగా శిక్షణ ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు సమయానికి తప్పకుండా శిక్షణలో పాల్గొనాలని, ఎవరికి మినహాయింపు లేదని అన్నారు.

## శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ గోపురము నిర్మాణంకు 1లక్ష రూపాయలు విరాళం

### ప్రముఖ పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి



**నంగునూర్, మే18 (జనంసాక్షి) :** నంగునూరు మండల కేంద్రంలోని రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నిర్మించే శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ గోపురము నిర్మాణ కొరకు ప్రముఖ పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి 1,00,000 రూపాయలువిరాళం ప్రకటించాడు.రెడ్డి సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు రెడ్డి సంఘం లో ప్రత్యేక సమావేశంలో పాల్గొని శ్రీ మహంకాళి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని తెలిపారు. మానవ సంకల్పానికి దైవ సహాయం ఎంతో అవసరం అని తెలిపారు. నల్ల పోచమ్మ ఎల్లమ్మ మహంకాళి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రెడ్డి సంఘం సభ్యులు శ్రీ మహంకాళి అమ్మవారి గోపురం నిర్మాణం కొరకు తమ వంతుగా లక్ష రూపాయలు విరాళం అందించిన వంగ రాజేశ్వర్ రెడ్డిని శాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గోధుమకుంట మల్లారెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షులు పందిళ్ళ రాంరెడ్డి, రవీందర్ రెడ్డి,పప్పు రాజి రెడ్డి, సంతోష్ రెడ్డి, రజినీకర్ రెడ్డి,వెంకట్రామ్ రెడ్డి, మోహన్ రెడ్డి,చంద్ర రెడ్డి,భూపాల్ రెడ్డి,భాస్కర్ రెడ్డి, మడప బాల్ రెడ్డి,ధర్మ రెడ్డి, రామచంద్ర రెడ్డి,కిషన్ రెడ్డి,దుర్గ రెడ్డి,రాజి రెడ్డి, చిన్న రవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీమంత్రి హరీష్ రావు



**నార్సింగి మే 17 జనం సాక్షి :** మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో చిన్న శంకరం పేట మండలం మదూర్ సొసైటీ మాజీ చైర్మన్, మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షురాలు కీర్తిశేషులు తిగుళ్ల విజయలక్ష్మి, బాబు దంపతుల కూతురు వివాహానికి మాజీ ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇన్చార్జి తిరుపతి రెడ్డి, మాజీ ప్రభుత్వ విప్ మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్, మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున గౌడ్, తూప్రాన్ మాజీ మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ చిన్న శంకరం పేట మండల అధ్యక్షుడు పట్లూరి రాజు, రైతు బంధు మండల అధ్యక్షుడు లక్ష్మణ్ రెడ్డి, సర్పంచుల ఫోరమ్ మాజీ అధ్యక్షుడు పూలపల్లి యాదగిరి యాదవ్, ఖాస్లాపూర్ యాదగిరి యాదవ్, గొండా స్వామి యాదవ్, అజయ్ గౌడ్, పార్టీ చిన్న శంకరం పేట నాయకులు, తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ప్రతిరోజు జిమ్ చేయడంతో ఆరోగ్యం



**తూప్రాన్ మే 18 (జనంసాక్షి) :** ప్రతిరోజు జిమ్ చేయడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుందని ఎలాంటి వ్యాధులు రావని శరీరం సౌష్టవంగ బలంగా ఉంటుందని రాష్ట్ర సర్పంచ్ల ఫోరం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి తెలిపారు. మనోహరాబాద్ మండల కేంద్రంలో జిమ్ సెంటర్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి జిమ్ సెంటర్ ను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు . ప్రతిరోజు జిమ్ చేయాలని మండల రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనే అవకాశాలు ఉంటాయని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పోటీలలో పాల్గొనాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి తూప్రాన్ మండల యూత్ అధ్యక్షులు శశిభూషణ్ రెడ్డి ఫ్యాక్స్ డైరెక్టర్ మండలం మైనార్టీ అధ్యక్షులు జావిద్ పాషా మాజీ ఉప సర్పంచ వెంకట్ రెడ్డి కిట్టు యాదవ్ రింకు పాల్గొన్నారు.

## రాజగోపురం నిర్మాణానికి రూ. 27 లక్షల విరాళం

### దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం



**అమీన్పూర్, మే 18 (జనం సాక్షి) :** ఆలయాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని జీవి గుట్ట కాలనీలో నూతనంగా నిర్మించిన రాధాకృష్ణ దేవాలయం రాజగోపురం నిర్మాణానికి రూ.27 లక్షల భారీ విరాళం అందించారు. ఆదివారం ఉదయం స్థానిక ఆలయ కమిటీ ప్రతినిధులతో కలిసి రాజగోపురాన్ని ఆయన ప్రారంభించారు. భవిష్యత్తులోనూ దేవాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే ను ఆలయ కమిటీ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం కార్పోరేటర్ పుష్ప నగేష్, మాజీ కౌన్సిలర్ బాశెట్టి కృష్ణ, నరసింహారెడ్డి, సత్యనారాయణరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సారో మమ్మల్ని కాపాడండి

### రెండు గంటల పాటు వర్షం చినుకుల్లోనే...
### పట్టించుకోని మండల అధికారులు




**మానవపాడు, మే 18 (జనంసాక్షి) :** సురక్షిత ప్రాంతానికి తరలించే దిక్కులేక రెండు గంటల పాటు కూలడానికి సిద్ధంగా ఉన్న ఇంట్లోనే కారుతున్న వర్షం చినుకుల్లో ఓ కుటుంబం ఉండిపోయారు. అధికారులు మాత్రం కన్నెత్తి చూడడం లేదని... గతంలో ఒక మారు సురక్షిత ప్రాంతానికి తరలించి త్వరలో ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు తప్ప నేటికీ ఇల్లు కట్టించకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని ఓ కుటుంబం రోధించిన సంఘటన ఆదివారం వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే.. జోగులాంబ గద్వాల జిల్లా,మానవపాడు మండల పరిధిలోనీ ఆయా గ్రామాల్లో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. సుమారు రెండు గంటల పాటు ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలు ఉన్న చోట్ల రోడ్లు అన్ని జలమయం అయ్యాయి. చెన్నిపాడు గ్రామంలో శేషమ్మ అనే మహిళా కుటుంబం దీన పరిస్థితి ఏర్పడింది. వర్షం కురుస్తుండడంతో ఇల్లు పూర్తిగా కూలడానికి సిద్ధంగా ఉంది. వర్షపు జల్లులు నేరుగా ఇంట్లోనే కురుస్తుండడంతో అలాగే ఉండిపోయారు. తమను ఎవరు కూడా ఆదుకోవడం లేదని, గతంలో చాలాసార్లు అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని వాపోయారు. ఎటు వెళ్లలేక ... చావురేవో అంటూ పడిపోతున్న ఇంట్లోనే జీవనం చేస్తున్నామని వాపోయారు. కారుతున్న వర్షపు నీటిని బయటకు పారబోస్తూ జీవనం చేస్తున్న దృశ్యం మీడియా కంటపడింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి శేషమ్మ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ



**గద్వాల నడిగడ్డ, మే 18 (జనం సాక్షి) :** ఈనెల 20న,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిబాపూలే,విగ్రహాల ఆవిష్కరణ మహోత్సవం విజయవంతం చేద్దామని పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు బీరెల్లి దానయ్య,ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి. జమ్మిచెడు కార్తీక్ అన్నారు. ఈ సందర్భంగా బీరెల్లి దానయ్య, మాట్లాడుతూ ఈ నెల 20 న జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామం లో జరగబోయే భారతరత్న, నవభారత నిర్మాత డాక్టర్, బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిబాపూలే ఇద్దరి మహనీయుల విగ్రహావిష్కరణ మన నడిగడ్డ ప్రాంతంలో ఆవిష్కరించుకోవడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు.పెద్ద ధన్వాడ గ్రామ పెద్దలు,యువకులు, విద్యార్థులు,ఉద్యోగులు, నడిగడ్డ ప్రాంతంలోనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, భారతదేశంలోనే అణగారినప్రజలకు విద్యాబుద్ధులు నేర్పిన, గొప్ప సంఘసంస్కర్త, మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాలు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. పెద్ద ఎత్తున మేధావులు, ప్రజాసంఘాలు,కుల సంఘాలు,అంబేద్కర్ వాదులు, ప్రజాస్వామిక వాదులు రాజోలి మండలం, పెద్ద దన్వాడ చేరుకొని విజయవంతం చేద్దామని వారు అన్నారు.



## ఎంగేజ్‌మెంట్ హాజరైన మల్దకల్ మాజీ ఎంపీపీ



**మల్దకల్ మే18 (జనంసాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని నాగర్ దొడ్డి గ్రామంలో ఆదివారం రాధాకృష్ణ ఆహ్వానం మేరకు వారి కూతురు తేజస్విని వెడ్స్ సతీష్ ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి మల్దకల్ మాజీ ఎంపీపీ వై.రాజారెడ్డి,మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ సవారన్న, ప్రభాకర్, మల్లెందొడ్డి శివ గోపాల్,మాజీ ఎంపిటిసి మహేష్,చిప్పదొడ్డి శేషాద్రి నాయుడు, సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాసులు,ఎస్.తిరుమలేష్ తదితరులు హాజరై నూతన దంపతులను శుభాకాంక్షలు తెలియజేశారు.

## విజయవాడలో విఈజిఏఎన్‌టిఏ స్టోర్ ప్రారంభోత్సవం



**మానవపాడు, మే 18 (జనం సాక్షి ) :** స్టోర్ ప్రారంభోత్సవానికి జోగుళాంబ గద్వాల జిల్లా డిసీసీ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ సిరాజ్ ఆహ్వానం మేరకు, హాజరైన భారతీయ నటి అవికా గోర్.పారిశ్రామికవేత్త సిద్దు రెడ్డి కందగట్ల.ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డా. నూకసాని బాలాజీ, విజయవాడ మున్సిపల్ కమీషనర్ ఐఏఎస్ ధ్యానచంద్ర హెచ్ఎం, ఐపీఎస్ డాక్టర్ కోన వంశీకృష్ణ.. ఇతర ప్రముఖులు హాజరై ప్రారంభించినట్లు మానవ-పాడు మండలం అమరవాయి గ్రామానికి చెందిన జోగులాంబ గద్వాల జిల్లా డీసీసీ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ మహమ్మద్ సిరాజ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన తల్లోజు ఆచారి



**ఉర్కొండ మే 18, ( జనం సాక్షి ) :** ఊరుకోండ మండలంలోని మాధారం నుండి రాచాలపల్లి వరకు బిటి రోడ్డు నిర్మించాలని చేస్తున్న దీక్షకు జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి ఆదివారం రోజు శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ మండల కేంద్రానికి నిత్యం ప్రజలు అవసరాల నిమిత్తం వెళ్తుంటారని, మహబూబ్నగర్కు గాని, కల్వకుర్తికి వెళ్లే ప్రయాణికులకు సౌకర్యంగా ఉండే రహదారి పనులకు వెంటనే ప్రారంభించాలని అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన హామీ ప్రకారం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఈ రోడ్డును శంకుస్థాపన చేసి నేటికీ ఎలాంటి పనులు ప్రారంభించక పోవడం పై ఆచారి మండిపడ్డారు. తక్షణమే ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం యంత్రాంగం అప్రమత్తమై ఈ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించకుంటే బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పెద్దయెత్తున ఉద్యమం చేస్తాం అని ఆచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దుర్గ ప్రసాద్ , నాగర్ కర్నూల్ జిల్లా బీజేపీ కార్యదర్శి రాఘవేందర్ గౌడ్ , బీజేపీ యువ నాయకులు దివాకర్ గౌడ్. ప్రశాంత్ జంపులు.సత్యనారి.నాగయ్య యువకులు, తదితరులు ఉన్నారు.

## తాలు తరుగుతో రైతులను వేధిస్తే ఊరుకోం





**వీపనగండ్ల, మే 19 (జనం సాక్షి ) :** వరి ధాన్యం కొనుగోలు చేయడంలో రైస్ మిల్లర్ యాజమాన్యాలు తాలు తరుగు అనే సాకుతో వడ్లను తీసుకోకుండా వెనక్కి పంపిస్తామని చెప్పడం మంచి పద్ధతి కాదని సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి డి బాల్ రెడ్డి, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు జక్కుల ఆశన్న అన్నారు.వారు మాట్లాడుతూ యాసంగి కాలంలో ఎండ తీవ్రతల దృష్ట్యా రైతులు ఎంతో కష్టపడి వరి పంటను పండించి మార్కెట్ కేంద్రాలకు తీసుకు వచ్చిన తర్వాత ఐకెపి కేంద్రాల అధికారులు ప్రభుత్వం నిబంధనల ప్రకారం వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారని అన్నారు. వడ్లను ఐకెపి కేంద్రాల నుండి రైస్ మిల్లర్లకు పంపించిన తర్వాత రైస్ మిల్లర్ల యాజమాన్యాలు ఐకెపి కేంద్రాల అధికారులకు చరవాణి ద్వారా కింటాలుకు రెండు కేజీల తరుగు తీస్తున్నామని వడ్లు నాణ్యత లేదన్న సాకుతో రైతులను ఇబ్బంది గురి చేస్తున్నారని అన్నారు. ఐకెపి సభ్యులు రైతులకు ఈ రైస్ యాజమాన్యాల సమాచారాన్ని తెలుపుతూ మీ వడ్లలో నాణ్యత లేదని సాకుతో రైస్ మిల్లర్ల యాజమాన్యం తరుగు తీస్తుంది అని చెబుతూ ఒకవేళ రైతులు తరుగుకు ఒప్పుకోకపోతే మీరే రైస్ మిల్లర్ల యాజమాన్యం దగ్గరకు వెళ్లి మాట్లాడండి అని ఐకెపి సభ్యులు చెప్పడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం తాలూ తరుగు అనే సాకుతో రైతులను ఇబ్బందికి గురి చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరిస్తున్న రైస్ మిల్లర్ల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడం మంచి పద్ధతి కాదని అన్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి రైతుల సమస్యను పరిష్కరించాలని అన్నారు.

## ఇసుక టిప్పర్లు సీజ్

**గద్వాల్ రూరల్ మే 18 జనంసాక్షి :** జమ్మి చెడు శివారులో గల జిజిజి గోదాంలో డంపు ఇసుకను తరలించిన రెండు టిప్పర్లను సీజ్ చేసి టిప్పర్ ఓనర్ ఆర్ వి శేషు ఉండవెల్లి మండలం టిప్పర్ డ్రైవర్ల పై కేసు నమోదు చేసినట్లు తెలిపిన గద్వాల్ రూరల్ ఎస్సై శ్రీకాంత్.

## కరస్ గుత్తి కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్



**నాగల్గిద్ద మే 18 (జనం సాక్షి ) :** నాగలిగిద్ద మండలంలోని కరస్ గుత్తి ట్రైబల్ వెల్ఫేర్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరంలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ఖాళీగా ఉన్న ఎంపీసీ, బైపీసీ సీట్లను భర్తీ చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఇంద్రజ తెలిపారు. 21న ఉదయం 10 గంటలకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలలో హాజరు కావాలని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## వైభవోపేతంగా శిఖర కలశ ప్రతిష్ట

### హాజరైన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

**జడ్చర్ల, మే 18 (జనం సాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటలో ఐబి (డాక్) బంగ్లా సమీపంలో 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయ గోపుర శిఖర కలశ ప్రతిష్ట మహోత్సవాన్ని ఆదివారం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా పుణ్యాహవాచనం, గౌరీ, గణపతి పూజ, వాస్తు, నవగ్రహ, కలశ స్థాపన, స్థాపిత దేవతా హెూమాలు, శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవతకు అభిషేక ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.

కలశ ప్రతిష్టకు హాజరైన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



శిఖర కలశ ప్రతిష్ట మహోత్సవానికి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీమంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి హాజరయ్యారు. దేవాలయ మర్యాదలతో దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శిఖర కలశ దర్శనం చేసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, కౌన్సిలర్లు బుక్క మహేష్, చైతన్య చౌహన్, జ్యోతి రెడ్డి, కుమ్మరి రాజు, సతీష్, దేవా, మాజీ సర్పంచ్ బుక్క వెంకటేశం, పిఎసిఎస్ చైర్మన్ పాలెం సుదర్శన్ గౌడ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, నాయకులు రామ్మోహన్, పిట్టల మురళీ, రఘుపతి రెడ్డి, కోనేటి నరసింహులు, కృష్ణారెడ్డి, కరాటే శ్రీను, శ్రీకాంత్, శంకర్ నాయక్, కాంగ్రెస్ నాయకులు రమేష్ యాదవ్, గుండు చంద్రమౌళి, జగదీష్ చారి, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గుండు చంద్రశేఖర్, గోనెల నరేందర్ మహేశ్వరి, విజయ్ కుమార్ గౌతమి, మిద్దె నాగరాజు చంద్రకళ, గోనెల నరేష్ రాఘవేణి దంపతులతోపాటు పండ్ల దేవరాజు, గుండు శ్రీశైలం, బుక్క శివ కుమార్, బుక్క రమేష్, చిక్క శేఖర్, యాదగిరి, జయ శ్రీ వాత్సవ్, భవిత్ రాజ్, భక్తులు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు

### పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు

**మక్తల్, మే 18 (జనంసాక్షి) :** ప్రమాదం జరిగిన తర్వాత ఎంత సహాయం చేసినా, సానుభూతి తెలిపినా ప్రయోజనం ఉండదని, ముందుగానే ప్రమాదాన్ని గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకుంటే ప్రాణనష్టం నివారించవచ్చని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మక్తల్ విద్యుత్ శాఖ మాత్రం ఇవేమీ పట్టనట్లు వ్యవహరిస్తోందని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మక్తల్ మండలం రుద్రసముద్రం శివారు, కాచ్వార్ లోని వ్యవసాయ పొలాల వద్ద విద్యుత్ స్తంభాలు నేలకు అతి సమీపంగా ఒరిగిపోయి ప్రమాదకరంగా మారాయి. దీనివల్ల ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్న రైతులు ఈ విషయాన్ని విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేశారు. అయితే సంబంధిత లైన్ మెన్ సాయి, ఏఈ రామకృష్ణలు దీనిపై స్పందించడం లేదని రైతులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల కష్టాలను ఏ అధికారి కూడా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.



వ్యవసాయం చేస్తుంటే విద్యుత్ షాక్‌తో మరణాలు, పండించిన పంటలో నష్టం, అమ్మేందుకు మార్కెట్‌కు వెళ్తే దళారుల మోసం, ఇలా రైతులకు అన్ని వైపుల నుంచీ కష్టాలే ఎదురవుతున్నాయని ఆయన అన్నారు. రుద్రసముద్రం శివారు పంట పొలాల దగ్గర ఎన్నో రోజులుగా కరెంట్ స్తంభాలు ఒరిగిపోయి మనుషులకూ, పశువులకూ ప్రమాదం కలిగించేలా ఉన్నాయని, వాటిని సరిచేసి ప్రాణనష్టం జరగకుండా చూడాలని విద్యుత్ అధికారులకు విన్నవించినా వారు పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ఇకనైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులందరితో కలిసి విద్యుత్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఇదే విషయమై లైన్ మెన్ (ఆర్టిజెన్) సాయికి ఫోన్ చేయగా ఈమధ్య వీచిన గాలి వానలకు, అలాగే రైతులు పొలం చదును చేసే క్రమంలో స్తంభం అడుగున ఉన్న మట్టి పోయి స్తంబాలు ఒరిగిన మాట వాస్తవమేనని, పై అధికాలులకు కూడా విషయం తెలిపానని, ఒక వారం లోగా చర్యలు చేపట్టి స్తంబాలు సరిచేస్తామని తెలిపారు.